Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699


అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 156 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 25 - 1 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## ఘనంగా గణతంత్ర వేడుకల ఏర్పాట్లు




ఘనంగా గణతంత్ర వేడుకల ఏర్పాట్లు అతిథులుగా ఐరోపా కౌన్సిల్ అధ్యక్షుడు,అధ్యక్షురాలు 10 వేల మందికి ఆహ్వానాలు హైలెట్‌గా వందేమాతరం రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత, ఇది 77వ వార్షికోత్సవం. 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చింది. గణతంత్ర దినోత్సవ వేడుకలు చరిత్ర, దేశభక్తి, సంస్కృతి, ఆధునిక భారతదేశ పురోగతిని కలిపి ఒక ప్రత్యేకమైన జాతీయ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ వేడుకలు 2026 జనవరి 26,న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరుగుతాయి. భారతదేశ జాతీయ గీతం 'వందే మాతరం' 150 సంవత్సరాల వారసత్వాన్ని హైలైట్‌గా జరుపుతున్నారు. అదే సమయంలో దేశ సైనిక సామర్థ్యాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శిస్తుంది. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. సైనిక ప్రదర్శనలో కవాతు బృందాలు, యాంత్రిక స్తంభాలు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, డ్రోన్‌లు, ట్యాంకులు, క్షిపణి వేదికలు ఉంటాయి. భారత వైమానిక దళం నిర్వహించే ఫ్లైపాస్ట్‌లో వివిధ ఆకృతులలో విమానాలు, హెలికాప్టర్లు ఉంటాయి. ఇది కవాతు ముగింపును సూచిస్తుంది. మాజీ సైనిక సిబ్బంది సహకారాన్ని గౌరవిస్తూ భారత వైమానిక దళం ప్రదర్శించే ప్రత్యేక అనుభవజ్ఞుల శకటం కూడా కవాతులో భాగంగా ఉంటుంది. ఈ కవాతుకు వివిధ రంగాల నుండి సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. వీరిలో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, చేతి వృత్తులవారు, కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, మంత్రిత్వ శాఖలు, విభాగాల నుండి మొత్తం 30 శకటాలు కర్తవ్య పథంలోకి ప్రవేశిస్తాయి. ఇవి భారతదేశ సంస్కృతి, వారసత్వం, ఆవిష్కరణ, స్వావలంబనను ప్రదర్శిస్తాయి. కవాతు సందర్భంగా దాదాపు 2,500 మంది కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొంటారు. 2026 గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఇతర ప్రధాన కార్యక్రమాలలో ఎర్రకోటలో భారత్ పర్వ్, జాతీయ స్కూల్ బ్యాండ్.

## విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆ తొమ్మిది గ్రామాల విలీనమే లక్ష్యం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్






**గన్నవరం, (రాజధాని వార్తలు):** విజయవాడ రూరల్ మండలం పి. నైనవరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సాధారణంగా ప్రతి నెల మూడవ శనివారం జరిగే ఈ కార్యక్రమాన్ని, ఈసారి పండుగ సెలవుల కారణంగా నాలుగవ వారంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని, బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిగా అరికట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ నైనవరం పాఠశాలలో పారిశుధ్యం సరిగ్గా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గం రెండు జిల్లాల్లో ఉండటం వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా నున్న రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన తప్పులను తాను పునరావృతం చేయనని, ఈ గ్రామం సహా చుట్టుపక్కల ఉన్న తొమ్మిది గ్రామాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ గ్రామం మున్సిపాలిటీలో కలిస్తేనే తాగునీటి సమస్య, చెత్త సమస్య తీరతాయని, రోడ్లు కూడా అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఈ ప్రాంతంలో తాగునీటిలో ఞణూ స్థాయి 3000 వరకు ఉండటం ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, నైనవరంలో 10 ఎకరాల విస్తీర్ణంలో కృష్ణా యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ వెల్లడించారు. గ్రామంలోని రైస్ మిల్ బాయిలర్ వల్ల కలుగుతున్న కాలుష్యంపై ఇప్పటికే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో మాట్లాడానని, అనుమతి లేని పక్షంలో దానిని వెంటనే నిలిపి వేయిస్తామని హామీ ఇచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాల సమస్య త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల ఎంపీడీఓ విగ్గిన్స్, మండల టిడిపి అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు, పి. నైనవరం గ్రామ టిడిపి అధ్యక్షులు బెజవాడ రామకృష్ణ, గన్నవరం ఏఎంసీ డైరెక్టర్ సాతులూరి కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ భట్టా చిన్నబ్బాయి, అంబాపురం గ్రామ సర్పంచ్ గండికోట సీతయ్య, నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు చల్లగాలి సునీల్, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి చప్పిడి రమేష్, యూనిట్ ఇంచార్జి షేక్ నబి, కొల్లా ఆనంద్, ధూళిపాళ్ల దేవేందర్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నంశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశమంటే అంబానీ, ఆదానీలు కాదోయ్

### - 'నవ భారత్'లో ఆకలి కేకలు..ఆందోళనకరంగా పసివారిలో పోషకాహార లోపం - పాతాళంలో రూపాయి - విద్వేషం విరజిమ్మడంలో ఫస్ట్









డెబ్బై ఏడు ఏళ్ల గణతంత్ర దేశంలో మనం ఏం సాధించాం అని చూసుకుంటే భారతీయులకు మిగిలేది అంతులేని ఆవేదన మాత్రమే. పుష్కరకాలంగా అన్ని రంగాల్లో మనం దిగజారి పోతున్నాం. సంపన్నులు కుబేరులుగా మారుతుండగా మధ్య, దిగువ తరగతి కుటుంబాలు కటిక దారిద్ర్యంలోకి జారిపోతున్నాయి. సామాజిక, ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో రోజురోజుకు వెనుకబడుతున్నాం. ప్రపంచ శాంతి సూచిక 163 దేశాలకు గాను భారతదేశం 115వ స్థానం. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక 180 దేశాలలో భారతదేశం 151వ ర్యాంకులో, ప్రపంచ ఆరోగ్య భద్రతా సూచిక 2021 తర్వాత తాజా ప్రపంచ ర్యాంకింగ్ నివేదికలు అందుబాటులో లేవు. 2021 నివేదికలో, భారతదేశం 195 దేశాలకు గాను 66వ స్థానంలో ఉంది. ఈ ర్యాంకింగ్‌లు ఆయా రంగాలలో భారతదేశ స్థానాన్ని ప్రతిబింబిస్తాయి.

**ఆకలి భారతం**

ప్రపంచ ఆకలి సూచీలో దేశానికి 105వ స్థానం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావొస్తున్నా ఆకలి కేకలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 127 దేశాల్లో చేసిన అధ్యయనం ఆధారంగా వెలువరించిన 19వ ప్రపంచ ఆకలి సూచీ–2024లో భారత్ 105వ స్థానంలో ఉంది. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్, మయన్మార్‌తో పాటు నేపాల్? లాంటి మన పొరుగు దేశాలు ఈ సూచీలో భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఈ సూచీలో భారత్‌ను 29.3 స్కోర్‌తో 'ఆందోళనకర' విభాగంలో చేర్చారు. ప్రపంచ వ్యాప్తంగా 36 దేశాలు మాత్రమే 'ఆందోళనకర' విభాగంలో ఉండగా, ఇందులో భారత్ ఒకటి.

**పోషకాహార లోపం**

భారత్‌లోని పిల్లల్లో పోషకాహారలోపం తీవ్రంగా ఉన్నట్టు ఈ నివేదిక పేర్కొన్నది. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడంలో 18.7 శాతంతో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంది. పిల్లల్లో వయసుకు తగ్గట్టుగా ఎదుగుదల లేకపోవడం సమస్య భారత్‌లో 35.5 శాతం ఉండగా, ఐదేండ్ల లోపు చిన్నారుల మరణాల రేటు 2.9 శాతంగా ఉంది. దేశంలో పోషకాహార లోపం 13.7 శాతం ఉంది. 2025 నివేదిక ప్రకారం భారత్? 102వ ర్యాంకులో ఉంది. ఇది "తీవ్రమైన" కేటగిరీలో ఉందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

**రూపాయి ఢమాల్**

డాలర్‌తో పోలిస్తే రూపాయి 92 మార్కును దాటి చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోవడం ప్రధాన వార్త. ఇది చరిత్రలో ఇదే మొదటి సారని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఈ పతనానికి అమెరికా–భారత వాణిజ్య ఒప్పందాల ఆలస్యం, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, పెరుగుతున్న డాలర్ డిమాండ్, ముడి చమురు ధరలు పెరగడం, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి వంటివి ప్రధాన కారణాలుగా విశ్లేషిస్తున్నారు. దీనివల్ల దిగుమతుల ఖర్చు పెరిగి, ద్రవ్యోల్బణం పెరిగి, సామాన్యుడిపై ప్రభావం పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

**మతోన్మాదం**

దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లుతున్న నేపథ్యంలో విద్వేష నేరాలు, మూకుమ్మడి దాడులు విజృంభిస్తున్నాయి. దశాబ్దం పైచిలుకు కాలంలో ఇవి ప్రమాదకర స్థాయికి చేరుకోవడం గమనించవచ్చు. మీడియాలో వీటికి సంబంధించిన వార్తలు నిత్యకృత్యమైపోయాయి. 2024 జూన్ నుంచి 2025 జూన్ మధ్యకాలంలో 947 విద్వేష ఘటనలు చోటు చేసుకున్నాయి. అందులో 602 విద్వేష నేరాలు కాగా, 345 విద్వేష ప్రసంగాలున్నాయి. ఈ విద్వేష దాడులకు మైనారిటీలు, దళితులు గురి కావడం సర్వసాధారణమై పోయింది. విద్వేష ఘటనల్లో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ముందున్నాయి. సుప్రీం కోర్టు 2018లో తెహసీన్ పూనావాలా కేసులో ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. విద్వేష నేరాన్ని మానవతపై జరిగిన నేరంగా చూడాలని సూచించింది. అయితే, ఆ మార్గదర్శకాల అమలు అతీగతీ లేకుండా పోయింది.

**పెరిగిన అంతరాలు**

నానాటికి ధనిక –పేదల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. 2025 నాటికి భారతదేశంలో అత్యంత ధనిక కుటుంబంగా రిలయన్స్ సంస్థ ముకేశ్ అంబానీ సుమారు రూ 28 లక్షల కోట్ల ఆస్తులతో మొదటి స్థానంలో కొనసాగుతుండగా, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ సుమారు రూ.14–15 లక్షల కోట్ల ఆస్తులతో రెండో స్థానంలో ఉన్నారు. ఇరువురి సంపద 2014 తర్వాత స్టాక్ మార్కెట్ వృద్ధి, వ్యాపార విస్తరణతో గణనీయంగా పెరిగింది. 2014–2024 మధ్య కాలంలో, అదానీ ఆస్తులు 1500% కంటే ఎక్కువగా పెరగగా, అంబానీ ఆస్తులు సుమారు 540% పెరిగాయి. అదానీ గ్రూప్ 2025లో కొత్త ఆస్తులలో 67,870 కోట్లు జోడించింది.

**ఆదానీ అరెస్టుకు నో..**

ఆదానీ అరెస్టు కోసం రెండు రోజుల క్రితం అమెరిక ఈమెయిల్ ద్వారా సమన్లు పంపాలని మన దేశాన్ని కోరింది. అయితే భారత ప్రభుత్వం అందుకు సమ్మతించలేదు. 2024 నవంబర్‌లో బయట పడిన ఇండిక్ట్‌మెంట్ ప్రకారం, అదానీ గ్రూప్ ఎగ్జిక్యూటివ్స్ భారత అధికారులకు ముడుపులు ఇచ్చి అదానీ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసే విద్యుత్‌కు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ అంటే కాంట్రాక్ట్స్ సాధించారని ఆరోపణలు ఉన్నాయి. తద్వారా అమెరికన్ ఇన్వెస్టర్లను మోసం చేశారని, యాంటీ కరప్షన్ పాలసీల గురించి తప్పుడు సమాచారం ఇచ్చారని ఎస్ఇసి చెప్పింది. ఇది సుమారు 265 మిలియన్ డాలర్లు అనగా సుమారు రూ. 2,238 కోట్లు లంచం ఇచ్చారని అమెరికా చెబుతోంది. గతంలో ఇలాంటి సవాళ్లను ఎన్నడూ భారత్ ఎదుర్కోలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ తరచూ భారత ప్రభుత్వంపై తన పెత్తనం చెలాయిస్తున్నటువంటి ప్రకటనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని ఖండించకపోవడం 140 కోట్ల భారతీయులకు ఆవేదన కలిగిస్తోంది. ఒకప్పటి మన మిత్ర దేశాలైన నేపాల్, భూటాన్, టిబెట్ శ్రీలంక దేశాలు మనకు వ్యతిరేకంగా మారాయి. చైనా ఇప్పటి 56 సరిహద్దు పోస్టుల్లో 26 పోస్టులను ఆక్రమించిందని ప్రతిపక్షాలు చెబుతున్నాయి. ఏది ఏకమైనప్పటికీ దేశం క్లిష్ట పరిస్థుతుల్లో ఉన్నమాట వాస్తవం. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం ఉండాలని రచించిన రాజ్యాంగం నిష్ప్రయోజనంగా మిగిలిపోయింది. దీంతో దేశంలోని 90 శాతం ప్రజలు అణచివేతకు గురవుతున్నారు. రాజ్యాంగం ఉత్తమమైనప్పటికీ దానిని అమలు చేసేవారిని బట్టే ప్రజలు ప్రయోజనాలు పొందుతారని రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ ఆయన చెప్పిన సత్యాన్ని ఇప్పుడు మనం కాదనలేని స్థితిలో ఉన్నాం.

# ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం నారా లోకేష్

**- యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన నవ్యాంధ్ర ఆశాకిరణం నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు - యువనేత, మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్ల పంపిణి - కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 8, 9 తరగతులు చదివే బాలికలకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా సైకిళ్ళు అందచేస్తాం - మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకను బాలికలకు సైకిళ్ళ పంపిణి చేసే సేవా కార్యక్రమంగా మార్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు - ఐటి మంత్రిగా విశాఖపట్నం నగరాన్ని భారతదేశపు 'డిజిటల్ గేట్‌వే' అభివృద్ధి చేసారు - నాడు చంద్రబాబు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టి ఐటీ విప్లవం తెస్తే..- నేడు లోకేష్ విశాఖలో డేటా సెంటర్లు కట్టి ఏఐ విప్లవానికి నాంది పలుకుతున్నారు - తాత ఎన్టీఆర్ క్రమశిక్షణ, తండ్రి చంద్రబాబు నాయుడు రాజనీతి రెండూ పుణికి పుచ్చుకున్న నాయకుడు లోకేష్ - మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాజకీయాల్లోకొచ్చి ప్రజాసేవ చేయాలనుకునే యువతకు మంత్రి నారా లోకేష్ రోల్ మాడల్ అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ మరియు టిడిపి జిల్లా అధ్యక్షులు బీదా రవిచంద్రతో కలిసి కోవూరు పట్టణంలోని బాలికల పాఠశాలలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్ళ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విమర్శలను దీవెనలుగా మార్చుకుని లక్షలాది యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన నవ్యాంధ్ర ఆశాకిరణం నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడు కొండల వాడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె దీవించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ చిత్ర పటంపై ధ్రువతారలా వెలుగుతున్న నారా లోకేష్ జన్మదినం రాష్ట ప్రజలకు మనందరికీ పండుగ రోజుగా అభివర్ణించారు. 226 రోజుల్లో 3 వేల 132 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్ర లోకేష్‌లో వున్న అసలైన పోరాట యోధుడిని ప్రపంచానికి పరిచయం చేసిందని కొనియాడారు.

యువగళం పేరిట రాష్ట వ్యాప్తంగా 226 రోజులు పాదయాత్ర చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని యువనేత లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 8, 9 చదివే 226 మంది బాలికలకు సైకిల్స్ ఇవ్వడం చాలా సంతోషంగా వుందన్నారు. ఐటి మంత్రిగా విశాఖపట్నం నగరాన్ని భారతదేశపు 'డిజిటల్ గేట్‌వే'గా మార్చడంలో నారా లోకేష్ ఐటీ మంత్రిగా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. తాత ఎన్టీఆర్ క్రమశిక్షణ, తండ్రి చంద్రబాబు నాయుడు రాజనీతి రెండూ పుణికి పుచ్చుకున్న నాయకుడిగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. విద్యాశాఖను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా ఉపాధికి వారధిగా మారుస్తూ రాష్ట్ర దిశ దశ మార్చేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టి ఐటీ విప్లవం తెస్తే.. నేడు లోకేష్ విశాఖలో డేటా సెంటర్లతో ఏఐ విప్లవానికి నాంది పలుకుతున్నారన్నారు. విద్యాశాఖను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా ఉపాధికి వారధిగా మారుస్తున్న మంత్రి లోకేష్‌ని అభినందించారు. నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకను బాలికలకు సైకిళ్ళ పంపిణి అనే గొప్ప సేవ కార్యక్రమంగా మార్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థినులు జాగ్రత్తగా నడపాలని బాగా చదువుకుని రేపటి తరాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలలో 8, 9 తరగతులు చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళు అందివ్వనున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మంత్రి లోకేష్‌కి శుభాకాంక్షలు తెలియచేసారు. ఉచితంగా సైకిళ్ళు గతంలో పాఠశాల మరియు హాస్టల్లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇన్వర్టర్, ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలికల హైస్కూల్ హెడ్మాస్టర్ గిద్దలూరు సోఫియా, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, యద్దలపూడి నాగరాజ, జిల్లా టిడిపి కార్యదర్శి యాకసిరి రమణమ్మ, స్థానిక నాయకులు చెరుకూరు మహేష్, ముసలి సుధాకర్, గాదిరాజు అశోక్, నాటకరాణి వెంకట్, బలరావు, బత్తల రమేష్, పెంచలయ్య, దారపనేని శ్రీనివాసులు నాయుడు, షేక్ ఫిరోజ్, తవికుమార్, సుజిత్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**- సుభాష్ చంద్రబోస్ ధైర్య, సాహసాలు నేటి యువతకు ఆదర్శం కావాలి**

**- ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి బ్రిటీష్ వారిని గడగడలాడించిన మహా నాయకుడు**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో సింహగర్జన చేసి బ్రిటిషర్లను ముచ్చమటలు పట్టించిన మహా యోధులని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నేతాజీ ధైర్య, సాహసాలను కొనియాడారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని తన నివాసంలో సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ బీదా రవిచంద్రతో కలిసి ఆమె నేతాజీ చిత్ర పటానికి పుష్పాంజలి అర్పించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నేటి ఐఏఎస్‌తో సమానమైన ఐసిఎస్‌కు ఎంపికైన నేతాజీ కలెక్టర్ స్థాయి ఉద్యోగాన్ని కాదని మాతృభూమి విముక్తి కోసం జీవితాన్ని అంకితం చేశారని దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన సుభాష్ చంద్రబోస్ గారి సేవలు అమూల్యమన్నారు. తెల్ల వాళ్ళను తరిమి కొట్టేందుకై ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట సైనిక పటాలం ఏర్పాటు చేసి సుభాష్ చంద్రబోస్ జీవితం దేశభక్తికి చిరునామాగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి త్యాగాలకు స్మరించుకుంటూ ఆయన జయంతిని భారత ప్రభుత్వం 'పరాక్రమ్ దివస్'గా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట మీావీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు టిడిపి నాయకులు కోదూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, జనసేన నాయకులు చప్పిడి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం పాదయాత్ర / సండేస్ ఆన్ సైకిల్ - 2026




**విజయవాడ, (రాజధాని వార్తలు):** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ ఆధ్వర్యంలో, "మై భారత్ – మై ఓట్" అనే నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం పాదయాత్ర / సండేస్ ఆన్ సైకిల్ – – 2026 కార్యక్రమాన్ని 25 జనవరి 2026 న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రాజధానులు మరియు జిల్లా కేంద్రాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం యువతలో ప్రజాస్వామ్య ప్రక్రియల పట్ల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ముఖ్యంగా మొదటిసారి ఓటు హక్కు పొందిన యువ ఓటర్లలో అవగాహన కల్పించడం. ఓటరు అవగాహనను శారీరక దృఢత్వం మరియు సామూహిక భాగస్వామ్యంతో అనుసంధానం చేస్తూ, జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని యువత నాయకత్వంలో ఒక విస్తృత ప్రజా ఉద్యమంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమం ద్వారా యువ పౌరుల్లో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం, ఓటరు నమోదు మరియు ఓటరు వివరాల సవరణలను ప్రోత్సహించడం, అలాగే ప్రజాస్వామ్య విలువలను గ్రామీణ స్థాయిలో బలపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పాదయాత్ర / సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం సామూహిక పౌర చర్య ద్వారా ఓటరు అవగాహన సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఒక ప్రభావవంతమైన వేదికగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు మరియు మొదటిసారి ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు చురుకుగా పాల్గొంటారు. పాదయాత్రలు లేదా సైకిల్ ర్యాలీలు, మొదటిసారి ఓటర్లను సత్కరించడం, ఓటరు అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా స్వీకార కార్యక్రమాలు మరియు ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇలాంటి ప్రజాస్వామ్య కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం దేశ నిర్మాణానికి అత్యంత కీలకం. ఎన్నికల ప్రక్రియ పట్ల యువతలో అవగాహన, బాధ్యత మరియు స్వామ్యత భావనను పెంపొందించడం ద్వారా ప్రజాస్వామ్య పునాదులు మరింత బలపడతాయి. ఈ కార్యక్రమం ద్వారా యువత ప్రజాస్వామ్య విలువలకు మరియు బాధ్యతాయుత పౌర సత్వానికి ప్రతినిధులుగా ఎదగాలని ప్రోత్సహించబడుతున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పాదయాత్ర / సండేస్ ఆన్ సైకిల్ – – 2026 కార్యక్రమంలో యువత అంతా చురుకుగా పాల్గొని, భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని మై భారత్ కోరుతోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:
శ్రీ. ఎస్. రాము, జిల్లా యువజన అధికారి,
మై భారత్, విజయవాడ (ఎన్టీఆర్), ఫోన్: 9966357021

# గవర్నర్ తేనెటి విందుకు మురళీమోహన్ రాజుకు ఆహ్వానం

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఈనెల జనవరి 26న విజయవాడలోని లోక్ భవన్‌నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగే గవర్నర్ తేనేటి విందు కార్యక్రమానికి యువజన సర్వీసుల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాల నుండి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో యువతకు ఉపయోగపడే ఎన్నో స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా కలెక్టర్ ద్వారా ఎన్నిక చేసిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, యువకవి మురళీమోహన్ రాజుకు గవర్నర్ కార్యాలయం నుండి తేనేటి విందుకు పిలుపు లభించింది. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు వెళ్ళి కార్యక్రమంలో పాల్గొం టానని తెలిపారు.

# రహదారి భద్రతాగీతంను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్

**కందుకూరు, (రాజధాని వార్తలు):** 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా 23వ తేదీ కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు స్థానిక సబ్ కలెక్టర్ డి హిమవంశీచే రహదారి భద్రత గీతంను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమవంశీ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి వాహన దారులు మృత్యువాతకు గురికావడం జరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రత గీతంను రచించి సంగీతాన్ని స్వరపరిచి పాట రూపంలో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి గీతాలాపన చేయడం ఎంతో హర్షణీయమని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వారు నిత్యం రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను నిర్వహించుట జరుగుచున్నది. అయినప్పటికీ ప్రజలకు ఇంకా రహదారి భద్రత పట్ల అవగాహన కలిగించడానికి రోడ్డు ప్రమాదాలు కొంత మేరకైనా తగ్గించడానికి తమ వంతు ప్రయత్నంగా రహదారి భద్రతపై స్వయంగా గీతాన్ని రచించి సంగీతాన్ని స్వరపరిచి



పాట రూపంలో ప్రజలకు అత్యంత చేరువవటానికి ఒక చిన్న ప్రయత్నంలో భాగంగా ఈ రహదారి భద్రత గీతాన్ని ఆవిష్కరించడం జరిగినది తెలియచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె. అనూష, మోటర్ వాహనాలను తనిఖీ అధికారి జె అనిల్ కుమార్, కందుకూరు సి.ఐ షేక్ అన్వర్ బాషాతోపాటు రవాణా శాఖ, ఆర్టీసీ, నేషనల్ హైవే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









**హార్ట్ సర్జన్ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మస్తాన్ సాహెబ్‌ను ఏపీ రాష్ట్రంలో హార్ట్ సెంటర్లను ఏర్పాటు చేయడంలో అతని కృషికి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది**

# హజరత్ ఖాదర్ బాబా గారి జీవిత విశేషాలు..!

## - ఈ నెల 29 నుంచి మూడు రోజుల పాటు 67వ ఉరుసు మహోత్సవాలు








**విజయనగరం, (రాజధాని వార్తలు):** తమిళనాడు రాష్ట్రం తిరుచునాపల్లి నవాబ్ ఖాదర్ ఖాన్‌కి సర్ధార్ ఖాన్, ముహమ్మద్ ఆలీ ఖాన్ అనే ఇద్దరు కుమారులు. ఖాదర్ ఖాన్ పుట్టుకతోనే నవాబ్ అయినప్పటికీ, దైవోపాసనలో ఆయన ఫకీర్ జీవితం గడిపే వారు. ఆయనకు ఇద్దరు భార్యలు. మొదటి భార్య బీఅమ్మ కు పదిహేను మంది కుమారులు, ఆరుగురు కుమార్తెలు. ఇక రెండో భార్య ఒక హిందూ స్త్రీ. ఇక తిరుచునాపల్లి ఖాదర్ ఖాన్ జమీనా ఆమెకే హక్కైంది. బీఅమ్మ కుమారుల్లో సర్ధార్ ఖాన్, అలీఖాన్‌లు ప్రత్యేకత కలిగిన వారు. సర్ధార్ ఖాన్ విశాఖపట్నం వచ్చి స్తిరపడ్డారు. సోదరుడు ముహమ్మద్ ఆలీఖాన్ బ్రిటిష్ సైన్యంలో పనిచేసి రిటైర్మెంట్ అనంతరం విజయనగరం వచ్చి ఇక్కడ ఒక మసీదులో దైవ కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆయన భార్య బీమాబీబీకు నెలలు నిండిన తర్వాత కంటోన్మెంట్‌లోని గోశాల వద్ద గల తాత గారి ఇంట హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబావారు 1900 సంవత్సరం, నవంబర్ 23 న జన్మించారు. భగవంతుడు లోక కళ్యాణం కోసం ఒక సర్వోత్తమునిని మానవ రూపంలో అవతరింప చేయడం కోసం ఒక ఉత్తమమైన మానవ వంశాన్ని ఎంచుకుంటాడనేది అక్షర సత్యం. ఖాదర్ వలీ బాబా వారి తండ్రి ముహమ్మద్ ఆలీఖాన్ వారి వంశం, జీవితం ఒక మహా యజ్ఞ వేధిక వంటిది. అందుకే తాను చేసిన సూఫీ ఆధ్యాత్మిక యాగంలో యజ్ఞఫలంగా ముహమ్మద్ ఆలీఖాన్ వారికి బాబా ఖాదర్ వలీ జన్మించారు. ఖాదర్ బాబా బాల్యంలోనే ఆయనొక దైవిక అంశలో పుట్టారనడానికి అనేక మహిమలు గోచరమయ్యాయి. యుక్త వయసులోకి వచ్చిన ఖాదర్ వలీ తన తండ్రి అంపశయ్యపై ఉండగా ఆయన కోరిన కోర్కె మేరకు నాగపూర్ లోని హజరత్ తాజ్ బాబా వారి దర్శనార్థం వెళ్ళారు. వెళ్లిన మూడు రోజుల్లోనే తాజ్ బాబా వారి ప్రియ శిష్యునిగా ఖాదర్ షా ఆయన ఆశీస్సులు పొందుకుని గురోపదేశంతో తూర్పున ఉన్న బాబామెట్ట కీకారణ్యంలో దశాబ్దాల పాటు కఠోరమైన తపస్సును ఒనర్చారు. ఖాదర్ బాబా గారిని మహర్షిగా ప్రస్తుతించిన నాటి విజయనగరం పూసపాటి మహా రాజులు బాబామెట్టలో ఖాదర్ బాబుకు నివాసంగా ఒక ఆశ్రమంను, దాని చుట్టూ కొంత భౌగోళిక ప్రాంతాన్ని హక్కుగా కల్పించారు. ఇక అప్పటి నుంచి ప్రజలు బాబా దర్శనార్థం వచ్చి ఆయనచే మేలులు పొందేవారు. అలా ఖాదర్ బాబా మహిమా ప్రాశస్త్యం నలుదిశలా వ్యాపించి నేడు విశ్వ వ్యాప్తితమై ప్రతీ ఏటా వేలాది మంది భక్తుల తాకిడితో ఆధ్యాత్మిక సూఫీ మహా క్షేత్రంగా ఖ్యాతి గాంచింది. 1961 లో ఖాదర్ బాబా తనకు తానుగా భగవంతుని సన్నిధిని వెళ్ళేందుకు సమయం నిర్ణయించుకుని తెర చాటు (పవిత్ర దివ్య సమాధి) లోకి వెళ్ళారు. 1961 నుంచి తూర్పున ఎత్తైన శిఖరం బాబామెట్టపై వెలసిన ఖాదర్ బాబా వారి దర్గా (దివ్య సమాధి) ఈ నగరానికి సూఫీ ఆధ్యాత్మిక కాంతులను ప్రసురిస్తోంది. ఇక నాటి నుంచి భక్తులు, దర్గా, దర్బార్ నిర్వాహకులు ప్రతీ ఏటా బాబా వారికి సుగంధ మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. తొలిలో ఎన్నో ఏళ్ళ పాటు నిరాధారణకు గురైన ఖాదర్ బాబా వారి క్షేత్రం..అటు తర్వాతా తన ప్రియశిష్యులైన హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా (చీమలపాడు బాబా) వారి అకుంఠిత దీక్షతో మహోన్నత క్షేత్రంగా తీర్చిదిద్దబడింది. గురు ఉపదేశంతో ఖాదర్ బాబా దర్గాను, దర్బార్ ను అభివృద్ధి చేయడంతో పాటు ఆరున్నర దశాబ్దాలు (66 ఏళ్ళు)గా ఖాదర్ షా వారు ప్రారంభించిన దివ్యన్న సమారాధనను ఒక యజ్ఞంలా హజరత్ అతావుల్లా షరీఫ్ షా బాబా..ఆయన తదనంతరం బాబా వారి తనయుడు ఖలీల్ బాబు నిర్విరామంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఉరుసు మహోత్సవాల సమయంలో మరింత ఘనంగా లక్షలాది మందికి అన్న సమారాధన ద్వారా బాబా ప్రసాదాన్ని అందిస్తూ వస్తున్నారు. అతావుల్లా బాబా సూఫీ పరంపరలో ఆయన కుమారులు మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ చీమలపాడు పీఠాదిపతిగా ఉండగా, మరో కుమారుడు మానవతావాది, సామాజిక సేవకుడైనటువంటి డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబు(ఖలీల్ బాబు) సేవలను గుర్తించి రాష్ట్ర వక్ఫ్ బోర్డు విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ కు ధర్మకర్తగా బాధ్యతలు అప్పగించింది. ఖలీల్ బాబు (ముతవల్లి) ధర్మకతృత్వంలో గత కొన్నేళ్లుగా ప్రశాంతత, మత సామరస్యత వాతావరణంలో జరుగుతున్న హుజూర్ హజరత్ ఖాదర్ బాబా వారి 67 వ ఉరుసు మహోత్సవాలు ఈ నెల అనగా 2026 జనవరి29 నుంచి ప్రారంభమై మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా జరగనున్నాయి. ఈ ఉరుసు మహోత్సవాలకు ప్రతీ ఏటా దేశ విదేశాలతో పాటు దక్షిణాది, తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఖాదర్ బాబా ఉరుసు ఉత్సవాలు జాతీయ సమైక్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయి.

గత అరవై ఏళ్లుగా జరుగుతున్న..ఈ ఉరుసు మహోత్సవాల్లో ఇప్పటి వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార, పోలీస్ యంత్రాంగంతో పాటు దర్గా దర్బార్ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజల సహకారంతో ఘనంగా జరుగుతూ వస్తున్నాయి.

# పార్టీ కార్యాలయంలో వేడుకగా "నారా లోకేష్" జన్మదిన వేడుకలు

### - రక్తదానం చేసిన డాక్టర్ సీరంరెడ్డి రామ్ కుమార్ - 56వ సారి రక్త దానం చేసిన డివిఆర్ మాస్టారు - మెగా రక్తదాన శిబిరం - 500 మంది రక్తదానం








**గజపతినగరం, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి తండ్రి, మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకగా జరిగాయి. అభిమానుల కేరింతల నడుమ కొండలరావు కేక్ కట్ చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 500 మంది టీడీపీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 56వ సారి రక్తదానం చేసి రక్తదాతలకు ఆదర్శవంతంగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని డి.వి.ఆర్ మాస్టారు అన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారు నాయుడు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలతో విశాఖ దక్షిణలో టీడీపీ పార్టీ సహాయ సేవలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జ్, ఎన్‌టీఆర్ వైద్య సేవల చైర్మన్ సీతారామరాజు సుధాకర్ వృద్ధాశ్రమ నివాసులకు అనేక సహాయాలు, తాజా పండ్ల ను అందించారు. 41వ వార్డు జ్ఞానాపురం పునీత మదర్ తెరెసా అనాథ శరణాలయంలో జరిగిన ఈ సేవా కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటరు విల్లూరి భాస్కర్, 41వ వార్డు టీడీపీ అధ్యక్షుడు ఇతి మధు బాబు, వార్డు క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షుడు ఐతి రవి, మరియు వార్డు టీడీపీ ఉపాధ్యక్షుడు చుక్కా శ్యామ్ సుందర్ రెడ్డి, తదితర కార్యకర్తలు, మహిళా విభాగం సభ్యులు పాల్గొని సేవలు అందించారు. స్థానిక సమస్యల పరిష్కారం, సామాజిక సేవల ద్వారా స్థానిక ప్రజల మద్దతు పొందుతోంది. సీతం రాజు సుధాకర్ నాయకత్వంలో విశాఖ దక్షిణలో టీడీపీ కార్యకలాపాలు, జోరుగా ఊపందుకుంటున్నాయి.



# పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులన్నీ గడువు లోపలే ఇవ్వాలి

### - సింగల్ డెస్క్ పాలసీ క్రింద 618 దరఖాస్తులకు ఆమోదం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులన్నీ గడువు లోపలే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. పరిశ్రమలకు అవసరమగు భూముల్ని ఇవ్వడానికి ఏ.పి.ఐ.ఐ.సి, రెవిన్యూ అధికారులు సానుకూలంగా ఉండాలని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసిన పారిశ్రామిక వేత్తలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి వారికి ఎటువంటి సహకారం జిల్లా యంత్రాంగం నుండి అవసరమో తెలుసుకున్నారు. అలాగే ఎప్పటిలోగా పరిశ్రమలు స్థాపించగలరు, పరిశ్రమల స్థాపనకు ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగారు. అనుమతులన్నీ గడువు లోపాలే ఇస్తామని, భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సింగల్ విండో విధానం ద్వారా అనుమతుల కోసం డిసెంబర్ 26 నుండి జనవరి 20వ తేదీ వరకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 649 దరఖాస్తులు అందగా 618 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అదే విధంగా పి.ఎం.ఈ.జి.పి క్రింద 2025-26 సంవత్సరానికి 422 దరఖాస్తులు అందాయని తెలిపారు. బ్యాంకులకు 327 దరఖాస్తులను పంపడం జరిగిందిని మొత్తం 228 దరఖాస్తులు గ్రౌన్డింగ్ పూర్తయ్యాయి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కరుణాకరన్, ఏ.పి.ఐ.ఐ.సి జిల్లా మేనేజర్ కే.జయచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కోకో పోటీలకు గంగచొల్లపెంట విద్యార్థిని

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** మండలంలోని గంగచోళ్ళ పెంట ఉన్నత పాఠశాలలో చదువుతున్న పాసల జయంతి జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ కోకో పోటీలకు రాష్ట్ర జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ చింత సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈ విద్యార్థిని ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు మోపాడ బంగారురాజు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల 4 తేదీ వరకు హర్యానా రాష్ట్రం కురుక్షేత్రలో జరిగే జాతీయ స్థాయి కోకో పోటీల్లో జయంతి పాల్గొంటుందని పి.డి సత్యనారాయణ పేర్కొన్నారు.



# సంపాదకీయం

## అరుణ హరితం నియోగి జీవితం

స్వతంత్ర భారతదేశ చరిత్రలో పలువురు ప్రముఖ రాజకీయవేత్తల జీవితాలు హింసాత్మక మరణాలతో ముగిశాయి. తన తుది అరవైలలో ఇందిరాగాంధీ, తన నడిమి నలభైలలో రాజీవ్‌గాంధీ, తన మధ్య యాభైలలో ప్రమోద్ మహాజన్ దురంతాల పాలయ్యారు. సంజయ్‌గాంధీ, రాజేశ్ పైలట్, మాధవరావు సింధియా, వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితాలు విమాన లేదా రోడ్డు ప్రమాదాలలో అర్ధంతరంగా ముగిశాయి. ఈ దురదృష్ట నాయకులు మరో ఇరవై సంవత్సరాలు జీవించి ఉన్న పక్షంలో వారి రాజకీయ జీవితాలు ఎటువంటి మలుపు తిరిగి ఉండేవో కదా! ఈ ప్రస్తావిత రాజకీయ నాయకుల మరణాల కంటే, మన వ్యవస్థలోని దౌష్ట్యానికి అకాల మరణం పాలైన మౌలిక చింతనాశీలి, కార్మిక సంఘనాయకుడు శంకర్ గుహ నియోగి మృతితో భారతదేశానికి ఎక్కువ నష్టం వాటిల్లిందని నేను గట్టిగా అభిప్రాయపడుతున్నాను. నియోగి మరణం మన దేశంలో పౌర సమాజ ఉద్యమానికి చావుదెబ్బ అయింది. బహుశా, అది ఆ విఘాతం నుంచి ఇప్పటికీ కోలుకోనే లేదు. నియోగి 1991లో 48 ఏళ్ల వయసులో పెట్టుబడిదారుల కిరాయి గూండాల కిరాతకానికి బలయ్యారు. కార్మికుల్లో ఆత్మగౌరవాన్ని మేల్కొలిపి, తమ యజమానుల వలే తామూ ఈ దేశ సమాన పౌరులమనే చైతన్యాన్ని వారిలో రగుల్కొలిపిన నియోగి ఉనికిని ఆ ధనస్వాములు భరించలేకపోయారు. తమకు అడ్డుగా ఉన్న నియోగిని క్రూరంగా తొలగించుకున్నారు. గతంలో నేను ఇదే కాలమ్‌లో నియోగి గురించి రాశాను. అయినా మళ్లీ రాసి తీరాల్సిన సందర్భమిది. నియోగి పోరాట, త్యాగమయ జీవితం, ఇప్పటికీ ఆయన కృషి ప్రాధాన్యం ఏమిటో స్ఫూర్తిదాయకంగా రాధిక తన పుస్తకంలో వివరించారు. 1943లో ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించిన నియోగి 19 ఏళ్ల వయసులో భిలాయి ఉక్కు కర్మాగారంలో కార్మికుడుగా జీవితాన్ని ప్రారంభించారు. ఆధునికత దిశగా భారతదేశ ప్రస్థానాన్ని వేగవంతం చేసిన ఆ సంస్థ ఉద్యోగం నుంచి చాలా త్వరగానే వైదొలిగి ప్రజాహిత క్రియాశీలతలో నియోగి నిమగ్నమయ్యారు. ఒక ఆదివాసీ మహిళను వివాహం చేసుకున్నారు. మైనింగ్ కార్మికులను సంఘటితం చేయడం ప్రారంభించారు. పర్యావరణ సుస్థిరత సంబంధిత విషయాలలో కూడా ఆయన మొదటి నుంచీ శ్రద్ధ చూపుతూ వచ్చారు. వ్యాపార, పారిశ్రామికవర్గాల ప్రయోజనాల పరిపూర్తికి కాకుండా స్థానిక రైతులు, ఆదివాసుల సంక్షేమానికి దోహదం చేసేలా అటవీ, జల విధానాలను రూపొందించాలని ప్రభుత్వాన్ని నియోగి కోరారు. 1977లో 'ఛత్తీస్‌గఢ్ మైన్స్ శ్రామిక్ సంఘ్' (సీఎమ్ఎస్ఎస్) వ్యవస్థాపనకు నియోగి తోడ్పడ్డారు. రెండు సంవత్సరాల అనంతరం మరింత విశాల కార్యక్రమం ప్రాతిపదికన 'ఛత్తీస్‌గఢ్ ముక్తి మోర్చా' (సీఎమ్ఎమ్) ఉనికిలోకి రావడంలో ఆయన ప్రత్యేక కృషి చేశారు. కార్మిక సంఘం సీఎమ్ఎస్ఎస్‌తో పాటు సీఎమ్ఎమ్‌లో మహిళా, యువజన, సాంస్కృతిక విభాగాలు కూడా ఉన్నాయి. గని కార్మికుల ఆర్థిక సహకారంతో ఆరోగ్య భద్రతలో ఒక పథ నిర్దేశక ఆస్పత్రిని కూడా సీఎమ్ఎమ్ నిర్వహించింది. నియోగి మరణం నాటి నుంచీ సీఎమ్ఎమ్, సీఎమ్ఎస్ఎస్ రెండూ కూడా కార్మిక హక్కుల సాధన, సామాజిక న్యాయం, పర్యావరణ సుస్థిరతకు కృషి చేస్తున్నాయి. ఆదర్శవాదులై మధ్యతరగతి భారతీయ యువజనులు తమ లాభదాయక వృత్తి జీవితాలకు స్వస్తి చెప్పి, శ్రామిక జనావళి సంక్షేమం కోసం నియోగితో చేతులు కలిపి, ఆయన సంస్థల్లో పనిచేశారు. నియోగి బాటలో నడిచిన ప్రముఖులలో వెల్లూరులోని ప్రతిష్ఠాత్మక క్రిస్టియన్ మెడికల్ కాలేజీ పట్టభద్రుడు డాక్టర్ వినాయక్ సేన్, కాన్పూరు ఐఐటీ విద్యాధికురాలు సుధా భరద్వాజ్ తదితరులు ఉన్నారు. నియోగి సీఎమ్ఎమ్ సంప్రదాయక కార్మిక సంఘాల వలే వేతన పెరుగుదల, సరైన పని పరిస్థితులు, సెలవు దినాలు, పీఎఫ్ సదుపాయాలు మొదలైన అంశాలకే పరిమితం కాకుండా ఒక కొత్త మార్గంలో పయనించింది. కార్మికుల వృత్తి సంబంధ ఆరోగ్య భద్రతకు విశేష కృషి చేసింది. నియోగి మౌలిక చింతకుడు. అయితే నిత్యం పోరాటాలలో నిమగ్నమయి ఉండవలసి రావడంతో అరుదుగా మాత్రమే తన భావాలకు లిఖిత రూపమిచ్చేవారు. 'హమారా పర్యావరణ్' అనే వ్యాసం సుప్రసిద్ధమైనది. వాయు, జల కాలుష్యాలు, నేల క్రమ క్షయం మొదలైనవి మానవ జీవితాలకు, జీవనాధారాలకు చాలా హాని కలిగిస్తున్నాయని, లాభార్జనే లక్ష్యంగా పనిచేస్తున్న పారిశ్రామికవేత్తలే ఆ నష్టాలకు ప్రధాన కారకులని సీఎమ్ఎమ్ డాక్యుమెంట్లలో స్పష్టంగా ఉందని రాధికా కృష్ణన్ తన పుస్తకంలో వివరించారు. భారతదేశ పరిస్థితులకు సరిపడే ఉత్పత్తి సంబంధిత సాంకేతికతల విషయంలో నియోగి విశేష శ్రద్ధాసక్తులు చూపేవారు. ఐరోపా, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న భారీ యంత్రాలు సమాజంలో వర్గం, జెండర్ ప్రాతిపదికన అసమానతలు సృష్టిస్తాయని ఆయన తరచూ విమర్శిస్తుండేవారు. యాంత్రీకరణకు ఎక్కువగా నష్టపోతుంది మహిళలేనని సీఎమ్ఎమ్ గుర్తించిందని రాధిక రాశారు. దల్లీ గనులలో పని చేసే కార్మికులలో సగం మంది మహిళలేనని, అయితే పూర్తిగా యాంత్రీకరణ అయిన గనులలో మహిళలను అనిపుణ కార్మికులుగా భావిస్తూ వారి శ్రమను ఉపయోగించుకోవడానికి యజమానులు నిరాకరిస్తున్నారని ఆమె రాశారు. ఇలా మహిళా కార్మికులకు ఉపాధిని నిరాకరించడం వారి ఆర్థిక స్వేచ్ఛ, మహిళా అస్తిత్వ గౌరవంపై దాడి చేయడమేనని సీఎమ్ఎమ్ గట్టిగా అభిప్రాయపడిందని రాధిక వెల్లడించారు. జీవనాధారాలకు భద్రత కల్పించి, కార్మికుల కొనుగోలు సామర్థ్యం పెంపొందించడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించే ప్రత్యామ్నాయ ఉత్పత్తి కార్యకలాపాల నమూనాను రూపొందించేందుకు నియోగి, ఆయన నాయకత్వంలోని సీఎమ్ఎమ్ కృషి చేశాయని రాధికా కృష్ణన్ పేర్కొన్నారు.

# జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 23 వినతులు

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 23 వినతులు వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభా కరరావు తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం తన చాంబర్‌లో సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్ర మంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 23 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా భీమిలి జోన్‌కు 01, మధురవాడ జోన్‌కు 01, ఈస్ట్ జోన్‌కు 08, సౌత్ జోన్‌కు 04, నార్త్ జోన్‌కు 01, అగనంపూడి జోన్‌కు 01, గాజువాక జోన్‌కు 02, పెందుర్తి జోన్‌కు 05 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పం దించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

# విశాఖ జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిం చారు. లోకేష్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలతో కలిసి జరుపుకోవాలన్న లక్ష్యంతో ఈ సందర్భంగా విఎంఆర్డిఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని మరియు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబి రానికి యువత, టీడీపీ కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిం చింది. పెద్ద సంఖ్యలో రక్తదాతలు ముందుకు వచ్చి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. కార్యకర్తలు పాల్గొని రక్తదానం, మరియు మెడికల్ క్యాంపు అభినందించారు. ఈ సందర్భంగా యువతను సేవా కార్యక్రమాల వైపు నడిపిస్తూ, అభివృద్ధి సేవ రెండింటినీ సమన్వయం చేస్తున్న నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేయడమే నిజమైన నాయకత్వమని, రక్తదానం వంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేసే దిశగా లోకేష్ ఆలోచనలు, చర్యలు కీలకంగా మారుతున్నాయని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పివిజిఆర్ నాయుడు (గణబాబు) ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమ్ రాజు సుధాకర్, విఎంఆర్డిఏ చైర్మన్ ఎం ప్రణవ్



గోపాల్, మాజీ శాసనమండలి సభ్యులు దువ్వవరపు రామారావు, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు కోరాడ రాజబాబు, ఆరేటి మహేష్,మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, ఈతలపాక సుజాత, కార్పొరేటర్లు కంప హనోక్, విల్లురి భాస్కరరావు, లోడగల అప్పారావు, సారిపల్లి గోవిందా, అప్పర శ్రీవిద్య, గొలగాని పోలరావు, కోడూరు అప్పల రత్నం, బండారు అప్పారావు జిల్లా నాయకులు శెట్టి గోపి, తోట శ్రీదేవి, అలితి హేమలత, దాసరి శివ శంకర్ రావు, ఆకిరెడ్డి జగదీష్, ఓమ్మిపోలరావు, గనగల సత్య, వలిసెట్టి తాతాజీ, కాళ్ళ. శంకర్, అనసూయ మధు, పప్పు రాజారావు, గాడి సత్యం, కండేపల్లి వరలక్ష్మి, సర్వసిద్ధి అనంతలక్ష్మి, చుక్క జోగారావు, పి. ధర్మ రావు, వార్డ్ అధ్యక్షులు నక్క కనకరాజు, సన్యాసిరావు, జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బాలల ప్రతిభకు పట్టం కట్టండి

### - మూడు రోజుల జిల్లా నృత్య పోటీలు ఘనంగా ప్రారంభం : విశాఖ జిల్లా బిజెపి అధ్యక్షులు పరశురామరాజు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** బాలల ప్రతిభను పరిశీలించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉం దని భాజపా విశాఖ జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశురామ్ రాజు పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ప్రజాపిత బ్రహ్మ కుమారీస్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మూడు రోజుల జిల్లా స్థాయి నృత్య పోటీలను శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరశురాం రాజు మాట్లాడుతూ భారతీయ కళలు మన సంస్కృతి సంప్రదాయలకు చిహ్నాలన్నారు. బ్రహ్మ కుమారి బి కె.రామేశ్వరి మాట్లాడుతూ వివిధ రంగాల్లో అత్యంత ప్రతిభావంతులైన బాలలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ కళాకారుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి సింహాచలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రధాని, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న చిన్నారులు సైతం విశాఖలో వున్నారని వారికి సరైన దిశగా గుర్తింపు లేదన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలతో పాటు ప్రభుత్వం కూడా ప్రతి ఏడాది జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన బాలలను గుర్తించి వారిని ప్రోత్సహించినట్లయితే బాలలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశ ప్రగతికి కళారూపాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఏపిఎస్‌బి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కొంద్రు రామారావు మాట్లాడుతూ సృజనాత్మక నృత్య విభాగంలో స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ బాలలు చూపిస్తున్న ప్రతిభ ప్రశంసనీయమైనదన్నారు. సాంస్కృతిక విభాగం ప్రతి బాలలు ప్రవేశం అవసరం అన్నారు. అనంతరం ముఖ్యఅతిథి విశాఖ నుంచి నేషనల్ కల్చరల్ ఫెస్టివల్లో పాల్గన్న హర్షిత టీనా, పూజిత చందన, జోషిత, డింపుల్, విష్ణుప్రియ, యామినిలను సత్కరించారు. కొరియోగ్రాఫర్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజ్ పట్నాయక్, జిల్లా కళాకారుల వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కె. జనార్ధన్, కన్నం వెంకట రమణ, ఎం. శివ జ్యోతి, నాట్య గురు జగన్నాధం తదితరులు పాల్గున్నారు. శనివారం, ఆదివారం కూడా పోటీలు జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.



# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అలై. యాళ్ళ రత్నరావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేతాజీ దేశభక్తి, ధైర్యం, త్యాగస్ఫూర్తితో భారత యువతకు చిరకాల ప్రేరణగా నిలిచారని పేర్కొ న్నారు. దేశ సేవే పరమ ధర్మంగా భావించిన మహా నాయకుడు నేతాజీ అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు అలై. దిలీప్ కుమార్ సధనానితో పాటు క్లబ్ సభ్యులు నేతాజీకి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నాకు రక్తం ఇవ్వండి -- మీకు స్వాతంత్ర్యం ఇస్తాను" అనే నినాదంతో దేశ ప్రజలను ఉద్యమ పథంలో నడిపించిన అపూర్వ నాయకుడు నేతాజీ అన్నారు. యువత నేతాజీ ఆశయాలను జీవితంలో అమలు చేయాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అలై. కూటుంబరావు, అలై. జె.కృష్ణ ప్రసాద్, అలై. పాళూరి సుబ్బారావు, అలై. నిమ్మకాయల వెంకటే శ్వరరావు, అలై. డామిశెట్టి శ్రీనివాసరావు, అలై. ఎం.డి. ఉస్మాన్ షబీర్, అలై. కేదారసిట్టి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులు కావాలి



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** నేటి విద్యార్థులే రేపటి ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. శనివారం పెద్దాపురం మండలం దివిలి గ్రామంలోని లిఖిత పబ్లిక్ స్కూల్‌లో "వసంత పంచమి" సందర్భంగా "అక్షరాభ్యాస మహోత్సవ" వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే శ్రద్ధగా చదువుకుంటే ఉన్నత శిఖరాలకు వెళ్లి భారత దేశంలో మంచి పౌరులుగా నిలుస్తారని, రాబోయే తరానికి ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. లిఖిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరా భ్యాసం కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నిరుపేదలకు దుప్పట్లు, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు అతి చెరువులో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా దివిలి గ్రామంలో లిఖిత పబ్లిక్ స్కూల్ వారు విద్యార్థులకు నేర్పుతున్న చదువు ఎంతో మందికి ఉపయోగపడుతుందని, 20 ఏళ్లుగా నిర్వహిస్తున్న బండి విశ్వనాథ ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలియజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో కళాశాల విద్యార్థులకు ఒక మంచి కళాశాలను తక్కువ ఫీజులతో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండల జనసేన అధ్యక్షులు మొయిల్లా కృష్ణమూర్తి, దివిలి సర్పంచ్ కోటి, జనసేన పార్టీ ఉభయ గోదావరి జిల్లా కోర్డినేటర్ కొప్పిరెడ్డి నాగబాబు, నీటి సంఘం ఉప అధ్యక్షులు జట్లా విజయ్ బాబు, వెన్న వెంకటేష్, ద్వారంపూడి చల్లారవు, బండి రఘు బాబు, వాల్లభ శెట్టి రాంబాబు, సారిపల్లి నాగ భూషణం, పోతుల రాంబాబు, రేలంగి వెంకటరవు, రేలంగి బుజ్జి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణ బాధ్యత మనందరిది

**పెద్దాపురం (రాజధాని వార్తలు):** సమాజంలో బాలికల సంరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది వల్లూరు సత్యవతి సూచించారు. బాల్య వివాహ ముక్తభారత్ ప్రచారంలో భాగంగా శుక్రవారం కాండ్రకోట 3, అంగన్వాడి కేంద్రం 2లో మహిళలు కిశోర బాలికలకు "బాల్య వివాహ ముక్త భారతపై" అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యవ్వన దశలో బాలికల్లో కలిగే శారీరక మానసిక మార్పుల పట్ల సరైన అవగాహన కల్పించాలని, బాలికల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రలోభాలకు గురి కాకుండా బాలికలను సంరక్షించుకోవాలని సూచించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అటువంటివారు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గమనిస్తే తక్షణం సమాచారాన్ని గ్రామ అధికారులు, పెద్దలు సచివాలయ సిబ్బంది పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నక్క వెంకటలక్ష్మి సహాయకురాలు వీర జ్యోతి మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# స్నేహానికి మించి అడుగు వేయాలి.. మనసు విప్పిన దిశా పటానీ



సీకే బ్యూటీ దిశా పటానీ ఏం చేసినా అది సంచలనంగానే మారుతుంది. దిశా తన ప్రియుడు టైగర్ ష్రాఫ్ నుంచి విడిపోయిన తర్వాత కూడా తన స్నేహాన్ని కొనసాగిస్తూనే ఉంది. ఇప్పుడు టైగర్ గురించి దిశా పటానీ ఓపెనవ్వడం చర్చగా మారింది. దిశా తన మనసులోని మాటను ఇంత బహిరంగంగా చెప్పడం నిజంగా ఆశ్చర్యకరం. దిశా నిజాయితీకి నిదర్శనం! ఎట్టకేలకు ఈ అమ్మడు తన మనసులోని మాటను బయటపెట్టింది. టైగర్ ష్రాఫ్ గురించి దిశా ఇంతకీ ఏం చెప్పింది? దిశా ఎన్నడూ లేనంత ఇదిగా ఎమోషనల్ గా మాట్లాడింది ఈసారి. జిమ్నాస్టిక్స్ నేర్చుకోవడం, ఫైర్ రింగ్‌ల నుండి ఫ్లిప్స్ చేయడం వంటివి కేవలం సినిమాల కోసమే కాదు, టైగర్‌ను ఇంప్రెస్ చేయడానికి కూడా అని దిశా చెప్పింది. తన మాట తీరు చూస్తుంటే, వారి మధ్య ఉన్న బంధం ఎంత ఘాఢమైనదో అర్థం చేసుకోవచ్చు. చాలా సంవత్సరాలుగా వీరిద్దరూ 'కేవలం మంచి స్నేహితులం' అని ఇంటర్వ్యూలలో చెప్పుకుంటూ వచ్చారు. కానీ దిశా ఇప్పుడు దానిని 'ఐస్ బ్రేక్'లా బ్రేక్ చేయాలని, స్నేహానికి మించి తదుపరి అడుగు వేయాలని స్పష్టంగా కోరుకుంటున్నట్టు తన మాటలు చెబుతున్నాయి. టైగర్ ష్రాఫ్ తన ప్రశాంత స్వభావం వల్ల చాలా నెమ్మదిగా ఉన్నాడని, త్వరగా ఏ నిర్ణయమూ చెప్పడని దిశా మాటలను బట్టి అర్థమవుతోంది. టైగర్ స్వతహాగా మార్షల్ ఆర్ట్స్, ఫిట్‌నెస్‌లో ఎవరికీ అందనంత ఎత్తులో ఉంటారు. బహుశా అందుకే దిశా ఎన్ని ఫీట్లు చేసినా ఆయనకు అవి 'సాధారణంగా' అనిపిస్తున్నాయేమో! కానీ దిశా ప్రయత్నం మాత్రం అమోఘం. కేవలం ఒక వ్యక్తి కోసం తన ప్రాణాలకు తెగించి ఫైర్ రింగ్ ఫ్లిప్స్ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. టైగర్ స్వతహాగా మార్షల్ ఆర్ట్స్, ఫిట్‌నెస్‌లో ఎవరికీ అందనంత ఎత్తులో ఉంటారు. బహుశా అందుకే దిశా ఎన్ని ఫీట్లు చేసినా ఆయనకు అవి 'సాధారణంగా' అనిపిస్తున్నాయేమో! కానీ దిశా ప్రయత్నం మాత్రం అమోఘం. కేవలం ఒక వ్యక్తి కోసం తన ప్రాణాలకు తెగించి ఫైర్ రింగ్ ఫ్లిప్స్ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. దిశ కోరుకునే మార్పు వస్తుందా? ఎవరో ఒకరు మాట్లాడాలి, ఎవరో ఒకరు చొరవ తీసుకోవాలి! అని దిశా ఎంతో ఆవేదనగా అనడం చూస్తుంటే, ఇప్పటికే తన వైపు నుండి స్పష్టమైన సంకేతాలు ఇచ్చేసినట్లు అర్థమవుతోంది. ప్రేమ వికసించింది.. అది గట్టు తెంచుకుని దూకుతోంది. ఇప్పుడు బంతి టైగర్ కోర్టులో ఉంది. ఇప్పుడు టైగర్ ఏం చేయాలి? అంటే అతడు కూడా మనసు విప్పి మాట్లాడాలి. తన స్నేహితురాలి మనసును అర్థం చేసుకునేందుకు ప్రయత్నించాలి. దిశా తన 'ప్రేమ హక్కు' కోసం ధైర్యంగా గొంతు విప్పినట్టే టైగర్ కూడా మనసు విప్పాలి. మార్చి రిలీజ్ డెడ్ లైన్ కోసం.. పవన్ కళ్యాణ్ సినిమా కోసం హరీష్ శంకర్ ఎలాగైతే స్పీడ్ అప్ అవ్వాలో, దిశా మనసు గెలుచుకోవడానికి టైగర్ కూడా కొంచెం 'స్పీడ్ అప్' అవ్వాల్సిన సమయం వచ్చింది! దిశా పటానీ ఇంతలా ప్రయత్నిస్తున్నా టైగర్ ఇంకా 'ఇంప్రెస్' అవ్వకపోవడం వెనుక కారణం ఏమై ఉంటుంది? అతడు ఇంకా దిశాలో ఏవైనా ప్రత్యేక క్వాలిటీస్ ని ఆశిస్తున్నాడా? దిశా ఇంతకుముందు ప్రభాస్ కల్కి 2898 ఏడి చిత్రంలో నటించింది. తదుపరి సీక్వెల్ లో కనిపిస్తుందా లేదా చూడాలి. ఓ రోమియో, వెల్ కం టు ది జంగిల్, అవారపాన్ 2, సంఘమిత్ర చిత్రాలు విడుదలకు రావాల్సి ఉంది.


# 'రాజాసాబ్' ఓటీటీ డిటైల్స్... ఇది మహా దారుణం



ప్రభాస్, మారుతి కాంబోలో సంక్రాంతి కానుకగా వచ్చిన 'రాజాసాబ్' తీవ్రంగా నిరాశ పరిచింది. బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని, పాన్ ఇండియా రేంజ్‌లో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు సాధిస్తుందని ఆశించిన అభిమానులను తీవ్రంగా నిరాశ పరిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మాణం జరిగిన ఈ సినిమా నిర్మాతకు తీవ్ర నష్టాలను మిగిల్చినట్లుగా తెలుస్తోంది. థియేట్రికల్ బిజినెస్ తక్కువ ఉన్నా ఓటీటీ ద్వారా భారీ మొత్తం వస్తుందనే నమ్మకంతో నిర్మాత మోతాదును మించి ఖర్చు చేయడం జరిగింది. ఇప్పుడు ఆ మొత్తంలో కనీసం సగం కూడా వెనక్కి వచ్చినట్లు కనిపించడం లేదని సినీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభాస్ ఇప్పటికే నిర్మాతను ఆదుకునేందుకు తనవంతు సాయం చేస్తానంటూ హామీ ఇచ్చాడని తెలుస్తోంది. రాజాసాబ్ ఓటీటీ డిటైల్స్... ఈ సమయంలో రాజాసాబ్ సినిమా ఓటీటీ బిజినెస్ గురించి షాకింగ్ వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ నటించిన ఈ సినిమాను జియో హాట్ స్టార్ వారు కొనుగోలు చేసినట్లుగా తెలుస్తోంది. కేవలం రూ.80 కోట్లు చెల్లించేందుకు సదరు ఓటీటీ వారు ముందుకు వచ్చారని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ బిజినెస్ దారుణంగా పడి పోయింది. గత రెండు మూడు నెలలుగా ఓటీటీ మార్కెట్ డౌన్ అంటూ వస్తున్న వార్తలు నిజమే అని రాజాసాబ్ ఓటీటీ బిజినెస్ లెక్కలు చూస్తే అర్థం అవుతుంది. ప్రభాస్ గత చిత్రాలు కల్కి, సలార్‌తో పోల్చితే సగంలో సగం కూడా రాజాసాబ్ ఓటీటీ బిజినెస్ చేయలేక పోయింది. ఇది కేవలం రాజాసాబ్ యొక్క పరిస్థితి మాత్రమే కాకుండా మొత్తం అన్ని సినిమాలు ఇదే పరిస్థితిని ఓటీటీ పరంగా ఎదుర్కొంటున్నాయి అనేది ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ప్రభాస్ ఇతర సినిమాల ఓటీటీ బిజినెస్.. ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ సినిమా కనుక అన్ని భాషల వారు చూసేందుకు ఓటీటీని ఆశ్రయిస్తారు. అయినా కూడా కేవలం రూ.80 కోట్లు ఏంటి మహా దారుణం కాకుంటే అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సినిమా థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత జియో హాట్ స్టార్‌లో అన్ని భాషల్లోనూ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే థియేట్రికల్ రన్ క్లోజ్ అయినట్లే అని తెలుస్తోంది. చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు, ఇతర సంక్రాంతి సినిమాల ముందు రాజాసాబ్ సినిమా తేలిపోయిందని రివ్యూలు వచ్చాయి. అయినా కూడా ప్రభాస్‌కి ఉన్న క్రేజ్‌తో సినిమా దాదాపుగా రూ.300 కోట్ల వరకు వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాను నెట్‌ఫ్లిక్స్ లేదా అమెజాన్ వంటి పెద్ద ఓటీటీలు తీసుకుని ఉంటే మరింత భారీ మొత్తాన్ని నిర్మాత అందుకునే అవకాశం ఉండేది కదా అని కొందరు మాట్లాడుకుంటున్నారు. ఓటీటీ మార్కెట్‌పై విశ్లేషణ తెలుగు సినిమాలను మాత్రమే కాకుండా, ఇతర భాషల సినిమాలను కొనుగోలు చేసే విషయంలో ఓటీటీలు ఒకటికి రెండు మూడు సార్లు ఆలోచించి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. హీరో క్రేజ్, స్టార్‌డంను నమ్ముకుని ఓటీటీలు ఇంతకు ముందు వందల కోట్లు పెట్టుబడిని సినిమాలపై పెట్టేందుకు ముందుకు వచ్చేవి. కానీ ఇప్పుడు పరిస్థితి వేరుగా ఉంది.

సినిమాలకు ఓటీటీలు పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు నిరాకరిస్తున్న నేపథ్యంలో బడ్జెట్ తగ్గుతుంది, అంతే కాకుండా హీరోల పారితోషికాలు తగ్గుతాయి. ఇకపై నిర్మాతలు ఎక్కువగా థియేట్రికల్ రెవిన్యూపై ఆధారపడాల్సి ఉంటుంది. ఓటీటీ మార్కెట్ మరింతగా తగ్గితే సినిమాల యొక్క మేకింగ్ కాస్ట్ మరింతగా తగ్గిస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. మళ్లీ ఓటీటీ మార్కెట్ పుంజుకుంటుందా అంటే కచ్చితంగా చెప్పలేమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# రిపబ్లిక్‌డే రోజు టైటిల్ గింప్స్‌తో రౌడీ సర్‌ప్రైజ్!






వరుస ఫ్లాపుల తరువాత రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తన పంథా మార్చుకున్నాడు. వరుసగా ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకులని సర్‌ప్రైజ్ చేస్తున్నాడు. ఇప్పటికే రవికిరణ్ కోల డైరెక్షన్‌లో 'రౌడీ జనార్ధన' మూవీ గ్లింప్స్‌ని అందించిన సర్‌ప్రైజ్ చేసిన విజయ్ దేవరకొండ అభిమానులతో పాటు సగటు సినీ లవర్స్‌ని ఆశ్చర్యానికి గురి చేశాడు. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా రూపొందుతున్న ఈ సినిమాతో పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌తో రౌడీగా సరికొత్త క్యారెక్టర్‌లో కనిపించబోతున్నాడు. దీనికి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ అంచనాల్ని పెంచేసింది. తెలుగులో పాటు ఐదు భాషల్లో పాన్ ఇండియా మూవీగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత విజయ్ దేవరకొండ మరో క్రేజీ పాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. విజయ్ దేవరకొడ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ మూవీకి టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాల ఫేమ్ రాహుల్ సంక్రీత్యన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి టి సిరీస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన అప్ డేట్ ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న వేళ దర్శకుడు రాహుల్ సంక్రీత్యన్ సర్‌ప్రైజింగ్ అప్‌డేట్‌ని సోషల్ మీడియా వేదికగా అందించాడు. పీరియడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందున్న ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న రిలీజ్ చేస్తున్నామంటూ ప్రకటించి సర్‌ప్రైజ్ ఇచ్చాడు. దీంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఇటీవల 'రౌడీ జనార్ధన్' టైటిల్ గ్లింప్స్‌తో సంబరాలు చేసుకున్న రౌడీ ఫ్యాన్స్ జనవరి 26న విడి14కు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ రిలీజ్ అవుతుండటంతో పిచ్చ హ్యాపీగా ఫీలవుతున్నారు. చారిత్రాత్మక నేపథ్యంలో అత్యంగా భారీ స్కేల్‌లో ఈ మూవీని విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాపై దర్శకుడు ఫుల్ కాన్ఫిడెన్స్‌తో ఉన్నాడు. ఫ్రీలుక్ పోస్టర్‌లోనే సినిమా ఎలా ఉంటుంది? ఏ స్థాయిలో తెరపైకి రానుంది. కథలో హీరో క్యారెక్టరైజేషన్ ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటుందో చిన్న హింట్ ఇచ్చాడు.

# మోక్షజ్ఞ ఎంట్రీ... 21 నుంచి 31 వరకు అదే వెయిటింగ్!



నందమూరి ఫ్యామిలీ నుంచి కొత్త హీరో వచ్చి చాలా కాలం అయింది. ఒకరు ఇద్దరు వచ్చినప్పటికీ అందరి దృష్టి నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ పై ఉంది. చాలా కాలం నుంచి మోక్షజ్ఞ ఎంట్రీ గురించి చర్చ జరుగుతోంది. ఆ మధ్య మోక్షజ్ఞ చాలా బరువు ఉన్న కారణంగా సన్నబడ్డ తర్వాత హీరోగా సినిమా చేస్తాడని అంతా భావించారు. ఇప్పుడు సన్నగా, నాజుకుగా లవర్ బాయ్ మాదిరిగా మారాడు. అయినా కూడా సినిమాను చేయడం లేదు. ఆ మధ్య హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఒక భారీ విజువల్ వండర్ మూవీతో మోక్షజ్ఞ రాబోతున్నాడు అని అధికారికంగా ప్రకటన వచ్చింది. తీరా చూస్తే సినిమా పట్టాలెక్కలేదు. సినిమా క్యాన్సల్ అయిందని ఇండస్ట్రీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రశాంత్ వర్మ ప్రస్తుతం ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. మోక్షజ్ఞతో సినిమా అసలు లేనట్లే అని తేలిపోయింది. మోక్షజ్ఞ 21 ఏళ్ల వయసులో ఉన్నప్పటి నుంచి సినిమాల్లో ఎంట్రీ ఇవ్వాల్సిందే అంటూ అభిమానులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అప్పట్లో బాలకృష్ణ సినిమా ఒకటి ప్రీ రిలీజ్ వేడుక జరుగుతున్న సమయంలో మోక్షజ్ఞ పాల్గొన్నాడు. అప్పుడే త్వరలోనే మీ ముందుకు మోక్షజ్ఞ ను తీసుకు వస్తాను అంటూ బాలయ్య హామీ ఇచ్చాడు. ఆ హామీ ఇచ్చి పదేళ్లు దాటింది. అయినా ఇప్పటి వరకు సినిమా లేదు. బాలయ్య తన వద్ద పదుల కొద్ది కథలు ఉన్నాయని, మోక్షజ్ఞ కోసం చాలా కథలు వింటున్నట్లు చెప్పాడు. అంతే కాకుండా తన దర్శకత్వంలో రాబోతున్న ఆదిత్య 999 సినిమాలో మోక్షజ్ఞ కూడా నటిస్తాడు అంటూ బాలయ్య పలు వేదికలపై చెప్పుకొచ్చాడు. మంచి కథ కోసం వెయిట్ చేస్తున్న మోక్షజ్ఞ ఈ ఏడాదిలో అయినా ప్రేక్షకుల ముందుకు వస్తాడా అంటే కష్టమే అని చాలా మంది ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం మోక్షజ్ఞ వయసు 31 ఏళ్లు. ఇప్పటికి కూడా హీరోగా ఎంట్రీ ఇవ్వకుంటే నాలుగు పదుల వయసులో హీరోగా మోక్షజ్ఞ ఎంట్రీ ఇస్తాడా ఏంటి అంటూ చాలా మంది పెదవి విరుస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కనీసం 20 ఏళ్లు కూడా రాకుండానే సినిమాల్లో నటించాడు. 20 ఏళ్ల వయసులో సింహాద్రి సినిమాతో ఇండస్ట్రీ హిట్ కొట్టిన విషయం తెల్సిందే. ఇంకా చాలా మంది స్టార్స్ కిడ్స్ సైతం 20 ఏళ్ల వయసులో లేదా మూడు పదుల వయసు రాకుండానే ఇండస్ట్రీలో అడుగు పెట్టారు. 20 నుంచి 25 ఏళ్ల మధ్య వయసులో ఇండస్ట్రీలో అడుగు పెట్టడం అనేది కరెక్ట్ నిర్ణయం. కానీ మోక్షజ్ఞ ఇప్పటి వరకు ఇండస్ట్రీలో అడుగు పెట్టక పోవడంతో ఆయన ఇండస్ట్రీకి వచ్చేది ఎప్పుడు, హిట్ కొట్టేది ఎప్పుడు, పెళ్లి చేసుకునేది ఎప్పుడు అన్నట్లుగా నందమూరి అభిమానులే అసహనంతో ఉన్నారు.

# 5 గ్రామ పంచాయతీల సంగతి ఏమిటి!

**- కేంద్రం, ఏపీ ప్రభుత్వాలతో ముఖ్యమంత్రి చర్చించాలి - ఆలయ అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి స్పందించటాన్ని స్వాగతిస్తున్నాం - ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు కేటాయించి పనులు చేపట్టాలి - ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని భద్రాచలం అభివృద్ధికి కృషి చేయాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం రామాలయం అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించటాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ఐదు గ్రామపంచాయతీల సంగతేమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఏపీలోని కూటమి ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చించాలని అన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, బాసర నుండి భద్రాచలం రామాలయం వరకు గోదావరి సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజనలో భద్రాచలం తీవ్రంగా నష్టం పోయిందని, పట్టణానికి ఆనుకుని ఉన్న 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపడం ద్వారా భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని గోదావరి కరకట్టను ఎత్తుపెంచి ఇరువైపులా పొడిగించేందుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఇంకా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, యు జ్యోతి, అజయ్ కుమార్, జీవనజ్యోతి డి కనక ఎస్ ఉపేంద్ర కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే ముఖ్యమంత్రి లోకేష్ బాబు : మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు



**ఓజిలి, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఓజిలి మండల టీడీపీ కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఓజిలిలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కన్వీనర్ విజయ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్‌దేనని కొనియాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కాబోయే ముఖ్యమంత్రి లోకేష్ బాబు అని యువ కెరటంగా అభివర్ణించారు. ఆయన యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించి, తండ్రికి తగ్గ తనయుడిగా నిరూ పించుకున్నారని ఆయన కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ బాబు సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసు కున్నారని, ఎండనక, వాననక వేల కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలోనూ లోకేష్ బాబు చూపి స్తున్న ధైర్యం అభినందనీయమన్నారు.
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు లోకేష్ ఒక ఆశాకిరణమని, ఐటీ రంగంలో పెట్టుబడులు తీసుకురావడంలో ఉపాధి కల్పనలో ఆయనకు ఉన్న పట్టు రాష్ట్రానికి ఎంతో అవసర మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, టీడీపీ సీనియర్ నేతలు పాడి వెంకట సుబ్బయ్య, మల్లి మోహన్, రఫీ, అల్లాభక్షు, కమలాకర్, సుబ్రహ్మణ్యం రాజు, ఖలీల్, దారా అంకయ్య, అమరేంద్ర, వెంకటేశ్వర్లు, మస్తాన్ రెడ్డి, సుబ్బారావు, కురుగొండ పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి, విద్యా శాఖామాత్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం





**విజయనగరం, (రాజధాని వార్తలు):** నియోజకవర్గ పార్టీ ఆధ్వ ర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ప్రారంభించిన అనంతరం మొదటగా ఆమె రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా పాల్గొని 307 మంది రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. నియోజకవర్గం పరిధిలో గల 6 బిసి హాస్టల్స్‌కు రూ. 69,300/- లతో అవసరమైన 50 ఫాన్స్, 55 ట్యూబ్లైట్ లు ఇవ్వడం జరిగింది. ఆయా హాస్టల్ సిబ్బందికి శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా ఈ పరికరాలను అందజేయడం జరిగింది. 50వ డివిజన్ వైఎస్సార్ నగర్ మరియు ద్వారపూడి గ్రామంలో గల ఒక్కో ప్రభుత్వ పాఠశాలకు రూ. 42,000/- ల విలువైన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరిగింది మరియు జొన్నగుడ్డిలో ప్రభుత్వ పాఠశాలకు, మహారాణి పేటలో గల బిసి బాయ్స్ హాస్టల్‌కు ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరుగుతుంది. 50వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల మరమ్మతుల కొరకు రూ.12,000/- లను విరాళంగా ఇవ్వడం జరిగింది. విజయనగరంలో ఆర్టీసీ కాంప్లెక్స్, నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ మరియు ఘోషా ఆసుపత్రిలో గల "అన్న క్యాంటీన్" లలో ఈరోజు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఘోషా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, బిస్కెట్స్ పంపిణీ చేయడంతో పాటు పినవేమలి గ్రామంలో గల ఏబిసిడి వృద్ధాశ్రమంలో మరియు ద్వారపూడి గ్రామంలో గల గాంధీ అనాథాశ్రమాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రేమ సమాజంలో వంట మరియు డైనింగ్‌కు సంబంధించిన వస్తువులను సమకూర్చడం జరిగింది.




# అరైవ్ అలైవ్ ఇది కేవలం కార్యక్రమం కాదు... ప్రాణ రక్షణ ఉద్యమం


**- ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, యం.వి.ఐ వెంకట పుల్లయ**

**- ఇండస్ట్రియల్ ఏరియాలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం**




**భద్రాచలం, (రాజధాని వార్తలు):** "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని పట్టణంలోని స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో ఇండస్ట్రియల్ యూనియన్ వారు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. యువత విచ్చలవిడిగా అతివేగంగా ప్రయాణించడంతో వారికే కాక ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తల్లితండ్రులు మైనర్లకు వాహనాలని ఎట్టి పరిస్థితిలో ఇవ్వవద్దని అన్నారు. నిమిషాల సమయం కోసం వేగంగా పయనించి నూరేళ్ల జీవితాన్ని పాడు చేసుకోవద్దని ఎమ్మెల్యే హితవు పలికారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ ధరించడంతో ప్రాణము ఉప్పు తప్పుతుందని అన్నారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ, ట్రాఫిక్ ఎస్ తిరుపతి, టౌన్ ఎస్ సతీష్ పాల్గొని మాట్లాడుతూ... హెల్మెట్ ప్రాముఖ్యత, డ్రైవింగ్ లైసెన్స్, యువత అతివేగంపై పలు సూచనలు తెలియజేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదం అని అన్నారు. అదే విధంగా గంజాయికి యువత దూరంగా ఉండాలని కోరారు. మత్తులో వాహనాలు నడిపితే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని మద్యం సేవించి వాహనాలను నడపరాదని కోరారు. గంజాయి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్య తీసుకోబడతాయని వారు స్పష్టం చేశారు.ఎవరైనా గంజాయి సరఫరా పై సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని వారు అన్నారు. యువతలో మార్పు రావడం కోసమే హెల్మెట్ లేకపోయినా ట్రిబుల్ రైడింగ్ చేసిన చలానాను విధించి హెచ్చరిస్తున్నామని అన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో కూడా యువత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. వాట్సాప్ గ్రూప్‌లో ఫార్వర్డ్ మెసేజ్‌లు చేసే ముందు పరిశీలించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు బొంబోతుల రాజీవ్, భీమవరపు వెంకటరెడ్డి, రత్నం రమాకాంత్, 14, 13, వార్డ్ నెంబర్లు ఇలమల అశోక్, తాటి ఉదయ్‌తో పాటు ఇండస్ట్రియల్ యూనియన్ ప్రెసిడెంట్ తుం నారాయణ, వైస్ ప్రెసిడెంట్ రాం బాబు, సెక్రటరీ రాము, వైస్ సెక్రటరీ శ్రీను, కార్యవర్గ సభ్యులు, మరియు ఇండస్ట్రియ వరర్స్ ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్



**విజయనగరం, (రాజధాని వార్తలు):** దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి ప్రదాత అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో గురజాడ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన నేతాజీ జయంతి ఉత్సవంలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి దాస్యశృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కల్పించడానికి అహింస, శాంతియుత పోరాటాలతో సాధ్యం కాదని, సాయుధ పోరాటమే దానికి మార్గమని నమ్మి గాంధీజీతో విభేదించి కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చి స్వతంత్ర భారతావనిని సాధించడానికి ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చేసిన ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షురాలు పిన్నింటి కళావతి, ప్రముఖ న్యాయవాది దాసరి పద్మ, పాఠశాల కరస్పాండెంట్ ఎం స్వరూప, ప్రధానోపాధ్యాయులు పూడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం ఏరియా ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. లోకేష్ ఆరోగ్యంగా ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మ నాయుడు, మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, మాజీ ఏఎంసి చైర్మన్ బుద్ధరాజు నరసింహవర్మ, తెలుగుయువత పార్లమెంట్ అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, డాక్టర్లు వసుధ, అరుణ కుమారి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండబాబురాజు, గుసిడి జగన్నాధం, బెజవాడ బంగారునాయుడు, ఇల్లాపు కృష్ణ, గొర్రెపాటి శ్రీనివాసరావు, మజ్జి రామునాయుడు, స్కూల్ చైర్మన్ లెంక స్వామి నాయుడు, ఎడ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# శంబర అమ్మవారి జాతరను విజయవంతం చేయాలి : సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసియున్న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం భక్తుల కొంగు బంగారం శ్రీ శ్రీ శంబర పోలమాంబ అమ్మవారు జాతర ఈనెల 26, 27, 28 తేదీలలో జరగబోయే నేపథ్యంలో శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి నేతృత్వంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క శాఖ తమ తమ విధులను సక్రమంగా నిర్వహించి. భక్తులకు ఎటు వంటి అసౌకర్యం కలుగుకుండా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే పారిశుద్ధ్యంపై పలు సలహాలను అందజేశారు. అలాగే జాతరకు వచ్చే వాహనదారులకు అసౌకర్యం కలుగకుండా డిప్యూటీ ఎమ్మార్వోల పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లను చేయాలని తెలియజేశారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేయబడిన అంగళ్లను పంచాయతీ సెక్రెటరీల ఆధ్వర్యంలో వారి వద్ద నుండి రుసుములను వసూలు చేయడం కాకుండా అంగళ్ళ వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా నిర్వహణ చేయించాలని తెలియజేశారు. అలాగే జాతర సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని ప్రోత్సహించకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు అందించే విధంగా ఏర్పాట్లను చేయాలని తెలియజేశారు. మురుగునీటి నిల్వలో ఎక్కడ లేకుండా చూడాలని తెలియజేశారు. జాతర సమయంలో సినిమాను తిరిగె పరిసరాలను అత్యంత భద్రతల నడుమ పరువేక్షించాలని తెలియజేశారు. జాతర సందర్భంగా భక్తులు వచ్చే రహదారులను నిరంతరాయంగా పోలీసులు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మొబైల్ టీం లను ఎప్పటికప్పుడు సమన్వయంతో జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అర్జునరావు, ఆలయ ఈవో బి శ్రీనివాసరావు, శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి కమిటీ చైర్మన్ నైదాన చిన తిరుపతి, ఎంపీటీసీ తీళ్ళ పోలినాయుడు, అలాగే గ్రామ పెద్దలు సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు అన్ని శాఖల సిబ్బంది ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

# పుట్టకొండలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు

## - భీష్మ ఏకాదశికి స్వామివారి కళ్యాణం - రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి : ఈవో సత్తిబాబు







**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పుట్టకొండలో వేంచేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే కల్యాణోత్స వాలు ఈ నెల 19వ తేదీ నుంచి ప్రారంభమ య్యాయి. స్వామివారు కొండపై పుట్టలో వెలిశారని, అందుకే గ్రామానికి పుట్టకొండ అనే నామకరణం జరిగిందని, మరోవైపు మరుజన్మ లేకుండా దేవునిలో ఐక్యం కావాలనే భక్తుల కోరికతో "పుట్టకుండ"గా పిలవబడి, కాలక్రమేణా పుట్టకొండగా మారిందని ఆధ్యాత్మిక విశ్వాసం ఉంది. అత్యంత మహిమాన్వితు డైన ఈ స్వామిని ఐదు గురువారాలు దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. ప్రతి ఏటా భీష్మ ఏకాదశి రోజున స్వామివారికి కల్యాణం నిర్వహించడం వందల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం.

ఈ ఏడాది కల్యాణ మహోత్స వాలు ఈ నెల 19 నుంచి 23 వరకు పగల్పట్టు ఉత్సవాలు, 23 రాత్రి నుంచి 27 వరకు రాపట్టు ఉత్సవాలుగా జరుగను న్నాయి. 27వ తేదీన నమ్మాళ్వార్ పరమపదోత్సవం, 28న పుణ్యాహ వచనం, మండపారాధన నిర్వహించనున్నారు. 29వ తేదీ గురువారం భీష్మ ఏకాదశి సందర్భంగా ప్రభాత సేవల అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు మహా రథోత్సవం నిర్వ హించనున్నారు. 30వ తేదీ శుక్రవారం ఉదయం 4 గంటలకు స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈఓ వడ్డాది సత్తిబాబు, అర్చకులు తెలిపారు. భీష్మ ఏకాదశి నాడు జరిగే రథోత్సవంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నా, స్వామి వారి రథం తాడు పట్టుకున్నా పాపాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ఈ ఉత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఈ రథోత్సవంలో పాల్గొంటే సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, వివాహం కాని వారికి వివాహం జరుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. కల్యాణం అనంతరం గరుడవాహన సేవ, అశ్వ వాహన సేవలు నిర్వహించనున్నారు.

స్వామివారి కల్యాణోత్సవాలను పర్యవేక్షించేందుకు రామానుజ కూటం సభ్యులు తరలి వచ్చారు. ఫిబ్రవరి రెండవ తేదీ సోమవారం శ్రీ పుష్పయాగం వరకు వారు ఆలయ ప్రాంగణంలోనే ఉండనున్నారు. శ్రీ పుష్ప యాగం సందర్భంగా స్వామి, అమ్మవార్లకు 14 రకాల ప్రసాదాలు నివేదన చేస్తారు. చక్రస్నానం రోజున మహాన్నదాన కార్యక్రమం నిర్వహించను న్నారు. సోమవారం రాత్రి 10 గంటలకు స్వామి వారికి పవళింపు సేవతో ఈ మహోత్సవాలు ముగియనున్నట్టు ఈవో వి.సత్యనారాయణ (సత్తిబాబు), ఆలయ అర్చకులు తెలిపారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించడం ద్వారా వాటిని నియంత్రించవలసిన అవసరం ఉందని ఎంతైనా ఉందని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో రహదారి భద్రత జిల్లా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, వాటికి దారి తీసిన పరిస్థితులు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 22 ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రహదారి భద్రతకు సంబంధించిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెల రోజుల పాటు ప్రత్యేక విజిలెన్స్ ఉండాలన్నారు. స్పీడు గన్స్ ద్వారా వాహనాల వేగాన్ని గమనించి, పరిమితికి మించిన స్పీడుతో వెళ్తున్న వాహనాలపై జరిమానా విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లాలో రోడ్డు భద్రతకు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సహజంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు అవసరమైన సత్వర వైద్య సహాయంతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఐరాడ్ యాప్‌ను సమర్థంగా వినియోగించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జాతీయ రహదారుల్లో బ్లాక్ స్పాట్స్‌పై దృష్టి సారించాలన్నారు. జాతీయ రహదారుల్లోకి సర్వీస్ రోడ్లు కలుస్తున్న చోట ప్రమాదాల నివారణకు మిర్రర్లు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు వంటివి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనాలను జాతీయ రహదారుల పైనే నిలపకుండా చూసేందుకు ఆయా మార్గాలలో ప్రభుత్వం కల్పించిన వాహనాల నిలుపుదల ప్రదేశాలు, ఇతర సౌకర్యాల గురించి టోల్గేట్ల వద్ద వాహనదారులకు మైకుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామంటూ ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో డిటిసి సుశీల, మార్కాపురం ఆర్డీవో శ్రీచందన, రోడ్లు భవనాల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవినాయక్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డి.సి.హెచ్.ఎస్. శ్రీనివాస నాయక్, ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌తోపాటు అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగుంటలో అంబరాన్నంటిన లోకేష్ జన్మదిన వేడుకలు



**చిట్టమూరు, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన కొత్త గుంట సర్కిల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో 42వ పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగానిర్వహించారు. అనంతరం 42 కేజీల భారీ కేకును మండల అధ్యక్షులతో పాటు మండలం నాయకులు చేతుల మీదగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మండల అధ్యక్షులు చేతుల మీదుగా డ్రోన్ సహాయంతో నారా లోకేష్ బాబుకి పాలాభిషేకం చేశారు. బ్లడ్ క్యాంప్‌ను నిర్వహించి సుమారుగా 100 మందికి పైగా రక్తా దానంలో పాల్గొన్నారు. పేదలకు 100 చీరలు 100 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గనపర్తి కిషోర్ నాయుడు మరియు మండల నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ బాబు తనదైన ముద్రతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు. యువగళం పాద యాత్ర ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించి, తాతకు తగ్గ మనవడు తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ నిరూపించుకున్నారని ఆయన కొనియాడారు. యువగళం పాద యాత్ర ద్వారా లోకేష్ బాబు సామాన్య ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని, ఎండనక, వాననక వేల కిలోమీటర్లు నడిచి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని, రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు లోకేష్ ఒక ఆశాకిరణమని, ఐటీ రంగంలో పెట్టుబడులు తీసుకు రావడంలో, ఉపాధి కల్పనలో ఆయనకు ఉన్న పట్టు రాష్ట్రానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటంలోనూ లోకేష్ బాబు చూపిస్తున్న ధైర్యం అభినందనీయమన్నారు. దేశంలోనే తొలిసారిగా పార్టీ కార్యకర్తల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్‌దేనని కొనియాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ లోకేష్ ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రానున్న జీవితకాలంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఎస్పై నాగరాజు బందోబస్తు నారా లోకేష్ జన్మదిన వేడుకలు విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఆరూరు గిరినాయుడు, ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెలమల్లి ముత్తు రాజా వ్యవసాయ మార్కె టింగ్ చైర్మన్ కస్తూరయ్యా, మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, సర్పంచ్ భర్త కాక ఏడుకొండలు, చిట్టమూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె.రషీద్, ఏఎంసీ డైరెక్టర్ కంటేపల్లి వెంకట రమణయ్య, రామాపురం టిడిపి నాయకులు బసవనూరు వెంకటేశ్వర్లు, కలుగుర్తిపాడు టిడిపి నాయకులు చిన్నపనేని వెంకటేశ్వర్లు, బల్లి ఉదయ్, సయ్యద్ బాబు, కల్లూరు మణి, పల్లం వెంకట రమణయ్య, చిన్నారావు, చెంచురామయ్య, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా వైఎస్సార్సీపీ కొత్త నియామకాలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం

## - ధోని శ్రీనివాస్‌కు యూత్ వింగ్‌లో ప్రముఖ బాధ్యత





**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో కీలకమైన కమిటీల పునర్వ్యవస్థీకరణ పూర్తయింది. తాజా మార్పులతో జిల్లా పార్టీ కమిటీల నుండి అనుబంధ వింగ్ కమిటీల వరకు విస్తృతంగా కొత్త నియామ కాలు చేస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాబోయే రాజకీయ పరిణామాలకు, పార్టీ కార్యక్రమాల బలోపేతానికి ఈ నియామకాలు ఉపయుక్తమవుతాయని నేతలు పేర్కొంటున్నారు.

**జిల్లాలో కొత్త ఊపు-బలోపేతానికి యత్నం**

స్థానిక సమస్యలు, గ్రామీణ స్థాయి కార్యకర్తల సూచనలు, పార్టీ విస్తరణ వంటి మూడు పాయింట్ల ఆధారంగా ఈ కొత్త కమిటీలు ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా యువత, సోషల్ మీడియా వింగ్, గ్రామీణ పంచాయతీరాజ్ కమిటీలు వంటి విభాగాల్లో కొత్త నాయకత్వం రావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**యూత్ వింగ్‌లో ధోని శ్రీనివాస్‌కు ప్రముఖ బాధ్యత**

ఈ నియామకాలలో అత్యధిక చర్చకు దారి తీసిన పేరు ధోని శ్రీనివాస్‌ది. నాయకుడు కురసాల కన్నబాబును అత్యంత అభిమానించే ఆయనకు, యూత్ వింగ్ జిల్లా జనరల్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించడంతో పార్టీ యువ విభాగంలో సందడి నెలకొంది. పార్టీ శ్రేణులు ఆయన నియామకాన్ని ఆనందంగా స్వాగతిస్తున్నాయి. యువతతో మంచి అనుసంధానం, గ్రామీణ వర్గాల్లో బలమైన పరిచయాలు, సోషల్ మీడియా పరంగా చురుకైన పాత్ర, నాయకుడు కన్నబాబు పట్ల నిబద్ధత ఇవన్నీ కలసి ఈ కీలక పదవి దక్కడానికి కారణమైందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. జిల్లా నాయకులు స్పందిస్తూ, "ధోని శ్రీనివాస్‌కు బాధ్యతలు రావడం చాలా సంతోషకరమైన విషయం. పార్టీ సిద్ధాంతా లను యువతకు చేరవేయడంలో ఆయన ఇప్పటి వరకు చేసిన కృషి అభినందనీయం. ఇక మీదట మరింత ఉత్సాహంతో పని చేస్తారని ఆశిస్తున్నాం. ఇతర కీలక పదవులు కూడా భర్తీ ఇన్టెలెక్చువల్ ఫోరమ్, సోషల్ మీడియా వింగ్, దివ్యాంగుల విభాగం, ఎస్సీ సెల్, పంచాయతీరాజ్ వింగ్, పబ్లిసిటీ వింగ్ ఇలా పది కంటే ఎక్కువ విభాగాల్లో కొత్త బాధ్యులు నియమించడంతో, జిల్లా పర్యావరణంలో పార్టీ కార్యకలాపాలు మరింత చురుకుగా మారనున్నాయని అంచనా. పార్టీ వర్గాల్లో నూతన ఉత్సాహం జిల్లా అధ్యక్షులు, మండల బాధ్యులు, కార్యదర్శులు-అందరూ ఈ నియామకాలను సాను కూలంగా స్వీకరిస్తున్నారు. రాబోయే నెలల్లో గ్రామ స్థాయిలో పార్టీ కార్యక్రమాలు, సభ్యత్వ డ్రైవ్, డిజిటల్ ప్రచారం వంటి అంశాల్లో వేగం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి వైఎస్సార్సీపీ కాకినాడ జిల్లా కొత్త నియామకాలు యువత, కార్య కర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ముఖ్యంగా ధోని శ్రీనివాస్ నియామకంతో యూత్ వింగ్ మరింత బలపడుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.


# అరట్లకట్టలో విద్యార్థులకు స్ఫూర్తి సందేశం

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం అరట్లకట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి సందేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాస్ కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూకే ఐఐపీ డైరెక్టర్, సివిల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక ఉపన్యాసం అందించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును ఎలా నిర్మించుకోవాలి, సమాజంలో ఎలా మెలగాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రపంచ మహనీయులు జీవిత చరిత్రలను వివరించి విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికితీశారు. విద్యార్థులను ఆకట్టుకున్న ఈ ఉపన్యాసం ద్వారా విలువైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ తన రచనాత్మక పుస్తకాలు, విదేశీ కరెన్సీని విద్యార్థులకు బహూకరించారు. కార్యక్రమం అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ మురళీకృష్ణను ఘనంగా సత్కరించారు.



# జింక బొమ్మ మీద పడి చిన్నారి మృతి

## - పాఠశాల ఆవరణలు ఆడుకుంటుండగా జరిగిన ఘటన - జి.పెదపూడిలో విషాదం



**అమలాపురం, (రాజధాని వార్తలు):** చిన్నారి ఆడుకుంటుండగా పాఠశాల ఆవరణలో ఉన్న సిమెంట్ జింక బొమ్మ చిన్నారిపై పడి మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం జి.పెదపూడి ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న చిన్నారి దివి జాహ్నవి (7) గ్రామం లోని పాఠశాల ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారిపై సిమెంట్‌తో చేసిన జింక బొమ్మ మీద పడింది. తీవ్రంగా గాయపడిన జాహ్నవిని ఆసుపత్రికి తరలి స్తుండగా మృతి చెందిందని స్థానికులు తెలిపారు. మాచవరానికి చెందిన వరప్రసాద్, సుజాత దంపతులు జి.పెదపూడి అత్తవారింటి వద్ద తమ ఇద్దరు కుమార్తెలను ఉంచి ఉపాధి పనులపై విజయవాడలో ఉంటున్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆడుకుంటుండగా సిమెంట్‌తో చేసిన జింక బొమ్మ జాహ్నవిపై పడటంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. చిన్నారి మృతి చెందటంతో జి పెదపూడిలో తీవ్ర విషాదం నెలకొంది.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఎమ్మెల్యే ప్రశాంతమ్మతో నెల్లూరు డైరీ చైర్మన్ ప్రసాద్ నాయుడు మర్యాద పూర్వక భేటీ

**- నెల్లూరు డైరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ నాయుడుకు అభినందనలు**

**- పాడి రైతుల సమస్యలు పరిష్కరిస్తూ.. డైరీని లాభాల బాటలో నడిపించాలని సూచన**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):**నెల్లూరు జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ వెంకటేశ్వర ప్రసాద్ నాయుడు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, డైరీ చైర్మన్ ప్రసాద్ నాయుడు, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడులను భారీ గజమాలతో సన్మానించి తమ అభిమానం చాటుకున్నారు. తనపై నమ్మకంతో నెల్లూరు డైరీ చైర్మన్ బాధ్యతను అప్పగించినందుకు ప్రసాద్ నాయుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు డైరీ అభివృద్ధికి, పాడి రైతుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నెల్లూరు డైరీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ నాయుడుని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందించారు. పాడి రైతుల సమస్యలను పరిష్కరిస్తూ, వారికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. డైరీని లాభాల బాటలో నడిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట మీూవీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, ఇందుకూరుపేట కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ గంధవరపు అమరనాథ్ రెడ్డి, టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార వృద్ధురాలికి వాసుపల్లి రూ. 10,000 ఆర్థిక సహాయం

**- కార్యకర్తలకు అండగా ఉంటాం**

**- దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** వృద్ధాప్యంతో బాధ పడుతున్న మత్స్యకార మహిళలకు విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అండగా నిలిచారు. ఆమెకు పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. 38వ వార్డు వన్ టౌన్ ప్రాంతం సోల్జర్ పేటలో ఉంటున్న వాడ బలిజ కమ్యూనిటీ చెందిన చేపల రాజు తల్లి చేపల నాగమ్మ కొద్ది రోజులుగా వృద్ధాప్య సమస్యతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆమె ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీకి కార్యకర్తలే బలమని చెప్పారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తుంచుకొని, వారికి అండగా నిలబడుతుందని పేర్కొన్నారు. అన్ని విధాలగా వారికి అండదండలు అందజేస్తుందని తెలియజేశారు. దీర్ఘకాలికంగా బాధపడుతున్న చేపల నాగమ్మ వైద్యం కోసం తాను పూర్తిగా సహకరిస్తానని వాసుపల్లి చెప్పారు.

# 29వ వార్డులో పలు స్వచ్ఛంద కార్యక్రమాలతో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా 29వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఊరుకుటి గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చీరల పంపిణీ, అన్నసమారాధన కార్యక్రమాలు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ కేజిహెచ్‌లో ఆర్థోపెడిక్ వార్డులో సుమారు 200 మందికి పైగా పండ్లు పంపిణీ చేశామని 29వ వార్డు టిడిపి అధ్యక్షుడు గణేష్ తెలిపారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ప్రజల కష్టాలను చూశారన్నారు. కార్యక్రమంలో పల్లా శ్రీను, బంగారు రాజు, పల్లా చలపతి రావు, కొంఢ్రు శ్రీను, బండారు రమేష్, ఒమ్మి వెంకట్ అప్పారావు, ఎన్ శ్రీను, డాక్టర్



కిషోర్, బండి అప్పల రాజు, కరణం మహాదాంతా (మోహన్), బూర రాజు హేమలత, దేవి తదితరులు పాల్గున్నారు.

# ధార్మిక సదస్సు నిర్వహణకు సహకరించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు




**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు పట్టణంలోని జామియా మసీదు సెంటర్ నుండి శుక్రవారం కడపలో ధార్మిక సదస్సుకు ముస్లిం సోదరులు బయదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ ముతవల్లి కమిటీ అధ్యక్షులు ఎండీ అబ్దుల్ రహీమ్ మసీదు వద్దకు చేరుకుని కడపకు వెళుతున్న ముస్లిం సోదరులతో మాట్లాడారు. బస్సు వద్ద మత గురువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడపలో 24, 24, 25 మూడు రోజులపాటు ముస్లింల ధార్మిక సదస్సు జరగనుందన్నారు. ఆ సదస్సుకు ఆరు బస్సుల్లో గూడూరు, పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు వెళుతున్నారని తెలిపారు. సుమారు 6 లక్షల నుండి పది లక్షల వరకూ ముస్లిం సోదరులు సదస్సులో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సదస్సుకు 1.25 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. అలాగే విద్యుత్, మంచి నీటి సౌకర్యం, పటిష్ట బందోబస్తు తదితర ఏరాట్లను ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకున్నారని, ముఖ్య మంత్రితోపాటు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ధార్మిక సదస్సుకు వెళుతున్న సోదరుల ప్రయాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని అల్లాహ్ ను ప్రార్ధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బస్సులో ఉన్న ముస్లిం సోదరులను అభినందించారు. అనంతరం బస్సులు కడపకు బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పఠాన్ మహబూబ్ అలీ ఖాన్, ముజాహిద్, జీలానీ భాయ్, జబిఉల్లా, ఖాసిమ్, జమాలుల్లా, కబీర్, నవాజ్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan